సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

• మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఈనెల 24న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం సేవాలాల్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై గిరిజన సంఘాల నాయకులతో ఆర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన సంఘాల నాయకులు అభిప్రాయాలు తెలిపారు. ఉత్సవాలకు గిరిజనులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, ధనావత్ చిట్టిబాబు నాయక్, స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి , హతీ రాంనాయక్, రవితేజ, రవీందర్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వరుడి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, ఫిబ్రవరి 19 : మండలలోని బైరవునిబండ గంగా భవానీ సమేత ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి7 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను తిరుమలగిరిలో తన నివాసంలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ దండ యాదగిరిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గౌస్, వాడపల్లి లతీఫ్, రాజు, సైదులు ఉన్నారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• కలెక్టర్ హరిచందన

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, ఫిబ్రవరి 19: ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులైన వృత్తుల వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. కలెక్టరేట్‌లోని ఉద యాదిత్య భవన్‌లో సోమవారం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా పరిశ్రమల శాఖ నిర్వహించిన ఒక రోజు సెమినార్, అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుల వృత్తి దారులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం ద్వారా 5 శాతం వడ్డీకి రుణం పొందవచ్చని, సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం, మార్కెటింగ్‌తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం కింద జిల్లాలో సుమారు 11 వేల మంది నమోదు చేసుకున్నారని, జిల్లా, మండలం, గ్రామీణ స్థాయిలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. నల్లగొండ జిల్లాలో టెక్స్‌టైల్‌కు మంచి అవకాశం ఉన్నందున దానిపై నేత కార్మికులు దృష్టి సారించవచ్చని అన్నారు. మొదటి సారి లక్ష రూపాయల వరకు ఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణం పొందవచ్చని, తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే తిరిగి ఎక్కువ మొత్తంలో రుణం తీసుకొనే అవకాశం ఉన్నందున అర్హులైన వృత్తుల వారందరూ ఈ పథకం కింద నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎంఎస్ ఎంఈ కో ఆర్డినేటర్ నవీన్, మెప్మా పీడీ కరుణాకర్, మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, 18 కులవృత్తుల సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

ఘనంగా ఛత్రపతి జయంతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. మిర్యాలగూడలో హిందూ వాహిని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రేపాల పురుషోత్తంరెడ్డి, వనం మదన్‌మోహన్ పాల్గొన్నారు.

• చందంపేట(దేవరకొండ) : దేవరకొండలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వీరమోని అంజిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నీలా రవికుమార్, ఎండీ. ఇమ్రాన్, ఇరగదిండ్ల శ్రీను పాల్గొన్నారు.

• హాలియా : హాలియాలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరె క్షత్రియ సంఘ అధ్యక్షుడు ముజ్జ శ్రీహరి మాట్లాడుతూ మొగలాయి పాలనను ఎదురించిన గొప్ప హిందు రాజు ఛత్రపతి శివాజీ అని అన్నారు. కాలె మస్తాన్‌రావు, ముజ్జ నారాయణ, మురళీకృష్ణ, సీతారాంబాబు, చిందే లక్ష్మణ్, గొవింద్ పాల్గొన్నారు.

దేవరకొండలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కిషన్‌నాయక్

• కొండమల్లేపల్లి : శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాం మూర్తి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కుంభం యాదగిరిగౌడ్, బోడ కృష్ణ, కొత్త అఖిల్, భరత్, ఎండీ జహీర్, చందు, గోపి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

• మర్రిగూడ :తమ్మడపల్లిలో శివాజీ విగ్రహానికి గ్రామ యువకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొట్టం శ్రీనివాస్ యాదవ్,అయిలి రమేశ్, శివ, గిరి, సాయి, మల్లేశ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

మాల్ : తీదేడులో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

• దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

మాల్, ఫిబ్రవరి 19: అన్ని గ్రామాలు, తండాలు అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. చింతపల్లితో పాటు మండలంలోని తీదేడు, మల్లారెడ్డిపల్లి, నెల్వలపల్లి, గొడకొండ్ల, ప్రశాంతిపురితండా, చాకలి శేరిపల్లిలోని సీసీ రోడ్లకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో మిగిలిన అన్ని పనులను పూర్తి చేసి గ్రామాలు, పట్టణాలు, తండాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, ఎంపీడీఓ సుజాత, ఏఈ జీవన్‌సింగ్, నాయకులు కాయితీ జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, అంగిరెకుల నాగభూషణం, ఎ.గోవర్ధన్, సంజీవరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు

చందంపేట : గాగిళ్లాపురం సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలూనాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీచందునాయక్, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కాముల వెంకటయ్యగౌడ్, వైస్ చైర్మన్ యాదగిరిరావు, నాయకులు శ్రీశైలం యాదవ్, కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ రజితారామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య, నారాయణరెడ్డి, సుజిత్‌కుమార్, ఆనంద్, సుధాకర్, కృష్ణయ్య, యాదయ్య, సతీశ్ ఉన్నారు.

యోగా ధ్యానమండలి భవనం నిర్మించాలని మంత్రికి వినతి

నకిరేకల్, ఫిబ్రవరి 19 : నకిరేకల్‌లో యోగా ధ్యాన మండలి భవనం నిర్మించాలని కోరుతూ సోమవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశానికి ప్రకృతి యోగా, ధ్యానమండలి ఆధ్వర్యంలో నల్లగొండ, నకిరేకల్‌లో వారి నివాసాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రకృతి యోగా ధ్యాన మండలిని నెలకొల్పి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏదో ఓ మూలన 100 మందితో యోగా, ధ్యానం చేస్తున్నామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ధ్యాన మండలి అధ్యక్షుడు పైళ్ల శశిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గర్ధాసు లింగయ్య, కోశాధికారి ముత్యాల భిక్షం ఉన్నారు.

'అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి'

చందంపేట, ఫిబ్రవరి 19 : 18 యేండ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు కావాలని తాసీల్దార్ శ్రీనివాస్ కోరారు. మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట మండలంలో ఉన్న అన్ని బూతులలో బీఎల్ఓలు అందుబాటులో ఉంటూ కొత్త ఓటర్ల దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. మృతి చెందిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగించాలని సూచించారు. సమావేశంలో బీఎల్ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి పీకే మల్లేపల్లిలో ఉర్సు

మాల్, ఫిబ్రవరి 19: చింతపల్లి మండలం పీ.కే.మల్లేపల్లిలో బుధవారం నుంచి ఈ నెల 23 వరకు హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సుతో పాటు అదే గుట్టపైన గలగిరి మక్కామహేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాల నిర్వహ ణకు దర్గా నిర్వాహకులు ఏర్పా ట్లు చేశారు. ఉత్సవాలకు జిల్లాతో పాటు హైదరాబాద్, మాచర్ల, రంగారెడ్డి నుంచి భక్తులు భారీగా తరలి వస్తారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీస్ ఇవ్వాలని వినతి

నీలగిరి, ఫిబ్రవరి 19 : మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను డిమాండ్ నోటీస్‌లో హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీని రద్దు చేసి ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీస్ ఇవ్వాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు వేర్వేరుగా వినతి పత్రం అందజేశారు. దీనికి చైర్మన్ యజమాని పేరు వచ్చేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హశం, పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ నల్లగొండ స్నేహ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 19: లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ స్నేహ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షురాలు నివాసంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ శివ ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఆసక్తి గల వారు ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గోలి అమరేందర్‌రెడ్డి, రేణుక, దశరథ, సతీశ్ కుమార్,పుట్ట వెంకన్న, అశోక్‌రెడ్డి, క్లబ్ నల్లగొండ స్నేహ అధ్యక్షురాలు సింగం లక్ష్మి, ఏచూరి శైలజ, చంద్రావతి, పుష్ప, సభ్యులు పాల్గొన్నారు.

భూ సమస్యలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలి

• అదనపు ఎస్పీ రాములు నాయక్

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రాములునాయక్

నీలగిరి, ఫిబ్రవరి 19 : భూ సమస్యలను కోర్టుల్లోనే పరిష్కరించుకోవాలని అదనపు ఎస్పీ రాములు నాయక్ అన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం ఆయన తన ఛాంబర్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. సుమారు 30 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో చాలా ప్రాంతాల నుంచి భూసమస్యలపై ఫిర్యాదుల వస్తున్నాయని చెప్పారు. బాధితుల తరుపున కచ్చితంగా ఉండి సమస్యలు పరిష్కరించాలని, వారికి ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలన్నారు.

24 నుంచి చిల్లాపురంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 19 : మండలంలోని చిల్లాపురంలో సుమారు రూ.80 లక్షలతో నిర్మించిన సీతారామ సమేత లక్ష్మణ, ఆంజనేయ ఆలయాల్లో, గణపతి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలకు ముస్తాబయ్యాయి. ఈ నెల 24 నుంచి 26 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. 26న ఉదయం 10.10 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు అనుముల వెంకటేశ్వర శర్మ, శరత్ కుమార శర్మ చెప్పారు. సచ్చిదానంద సరస్వతీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

గుర్రంపోడు తాసీల్దార్‌గా కిరణ్ కుమార్

గుర్రంపోడు, ఫిబ్రవరి 19: గుర్రంపోడు తాసీల్దార్ జి.కిరణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసీల్దార్‌గా పని చేసిన మహ్మద్ తౌఫిక్ అహ్మద్ గుడిపల్లికి బదిలీపై వెళ్లడంతో. వికారాబాద్ జిల్లా కార్యాలయంలో డీఏఓగా విధులు నిర్వహిస్తున్న జి.కిరణ్ కుమార్ ఇక్కడికి వచ్చారు.

శాలిగౌరారంలో మండల మహాపడి పూజ

శాలిగౌరారంలో పూజలు చేస్తున్న మాలధారులు

శాలిగౌరారం, ఫిబ్రవరి 19 : మహాశివరాత్రి పురస్కరించుకొని మండల కేంద్రంలోని పార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శివస్వాములు సోమవారం మండల మహాపడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్వాములు స్వామి వారికి జలాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో పూజారులు, శివస్వాములు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

పెద్దవూర, ఫిబ్రవరి 19 : మండలంలోని గర్నెకుంట గ్రామంలో సోమవారం విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిట్టిమళ్ల శ్రీను (38)తన వ్యవసాయ భూమిలో మిరప పంట సాగు చేశారు. తన భార్య, చిన్న కుమారుడితో కలిసి నీళ్లు కట్టడానికి వెళ్లాడు. ట్రాన్స్ ఫార్మర్‌పై ఫ్యూజ్ పోవడంతో అది వేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైర్ తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన భార్య జయమ్మ గట్టిగా కేకలు వేయడంతో సమీప రైతులు శ్రీను ట్రాన్స్ ఫార్మర్ నుంచి తీసి చికిత్స నిమిత్తం పెద్దవూరకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

మిర్యాలగూడ ఎంవీఐగా వీరస్వామి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 : మిర్యాలగూడ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ లాలుకోట వీరస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎంవీఐ శ్రీనివాస్ హైదరాబాద్‌కు బదిలీ కాగా నారాయణపేట్ డీటీఓగా పనిచేసిన వీర స్వామి మిర్యాలగూడకు వచ్చారు.

'శ్రీకృష్ణుడు ఆధ్యాత్మిక శాస్త్ర జ్ఞానానికి ప్రతీక'

నకిరేకల్ : గీతామందిరంలో ప్రవచనాలు బోధిస్తున్న శివానందస్వామి

నకిరేకల్, ఫిబ్రవరి 19 : శ్రీకృష్ణుడు ఆధ్యాత్మిక శాస్త్ర జ్ఞానానికి ప్రతీక అని నిత్యబుద్ధానంద స్వామి క్షేత్రం పీఠాధిపతి శివానంద స్వామి ప్రభోదించారు. మద్భగవద్గీతా మందిర 26వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు శ్రీ సద్గురు మళయాల స్వామి విశేషపూజ, శ్రీ మద్భగవద్గీత ద్వితీయ షట్కము పారాయణం, లక్ష్మీనారాయణ యజ్ఞం నిర్వహించారు.

అనంతరం మహాత్ముల ప్రవచాలను శివానందస్వామి బోధించారు. కార్యక్రమాల్లో మద్భగవద్గీత ప్రచార మండలి అధ్యక్షుడు పబ్బతి వెంకన్న, ఉపాధ్యక్షుడు మంచుకొండ సోమయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడల్లో యువత రాణించాలి : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

గుర్రంపోడ్ : పోటీలను ప్రారంభిస్తున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

గుర్రంపోడ్, ఫిబ్రవరి 19 : క్రీడల్లో యువత రాణించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చామలేడు ఉమామహేశ్వర స్వామి విగ్రహం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కొయిగూరోనిబావి గ్రామంలో ఆదివారం నిప్పుంటుకుని 4 గుడిసెలు దగ్ధమైన కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జూనూతుల గ్రామంలో మారపాక లక్ష్మమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిరణ్ కుమార్, నాయబ్ తాసీల్దార్ ఫరీదుద్దిన్, ఆర్ఐ మురళీకృష్ణ, జడ్పీటీసీ సభ్యులు గాలి సరితారవికుమార్,మాజీ ఎంపీపీ చనమల్ల మాధవీజ గదీశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగదేవమ్మకు పూజలు

నిడమనూరు : మండల పరిధిలోని తుమ్మడం గ్రామంలో గంగదేవమ్మను నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి దర్శించుకున్నారు. యాదవుల ఆరాధ్యదైవమైన గంగదేవమ్మ జాతర సందర్భంగా సోమవారం తుమ్మడంలోని అమ్మవారి ఆలయాన్ని నాయకులతో కలిసి దర్శించుకుని పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలందరిపైనా అమ్మవారి ఆశీస్సులుండాలని ఆకాంక్షించారు. అనంతరం యాదవ పెద్దలు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు యడవల్లి రంగశాయిరెడ్డి, జడ్పీటీసీ నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంకతి సత్యం, నాయకులు అంకతి వెంకటరమణ, ఉన్నం చిన్న వీరయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

ఆలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ :చందంపల్లి లో ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని చందంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూకల రఘునందన్‌రెడ్డి, నాయకులు మాదగోని సైదులుగౌడ్, గాదగోని శంకర్, మాదగోని శంకర్, యాదయ్య, శ్రీనివాస్, పరమేశ్, యాదగిరి, శనిగారపు లింగయ్య పాల్గొన్నారు.

ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలి

• ఎంపీపీ ముత్తి లింగయ్య, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కట్టంగూర్ నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీపీ ముత్తి లింగయ్య, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కట్టంగూర్, ఫిబ్రవరి 19 : వన నర్సరీలో పెంచే ప్రతి మొక్క బతికేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ అన్నారు. మండలకేంద్రంలోని నర్సరీని సోమవారం వారు సందర్శించి మొక్కలను పరిశీలించి మాట్లాడారు. నర్సరీలలో వంద శాతం మొక్కలు మాత్రమే బతికేలా చూడాలని సూచించారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలన్నారు. ఎండ వేడిమి నుంచి మొక్కలను సంరక్షించేందుకు చలువా పందిళ్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ కడెం రాంమోహన్, టీపీలు నాగభూషణం, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్ పాడిచేటి నిర్మల, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్టార్ట్స్ కిట్లు అందజేత

క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గమ్మడపు నర్సింహారావు

నాంపల్లి, ఫిబ్రవరి 19 : కేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చిట్టంపహాడ్ గ్రామ యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొగుదాల అరవింద్, వెంకటేశ్, ఉగ్గపల్లి వెంకటయ్య, బచ్చనబోయిన కాశయ్య, యాదయ్య, బుషిపాక ఏడుకొండలు ఉన్నారు.

నేడు క్రీడ సామగ్రి పంపిణీ

మర్రిగూడ :మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో క్రికెట్, వాలీబాల్, క్యారమ్ బోర్డు, షటిల్ కిట్లు పార్టీ యూత్ అధ్యక్షులకు పంపిణీ చేయనున్నట్లు మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

అ 'పూర్వ' సమ్మేళనం

నకిరేకల్, ఫిబ్రవరి 19 : మండలంలోని కడపర్తి జడ్పీ హైస్కూల్‌లో 2003-04 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులు గోలి చంద్రశేఖర్‌రెడ్డి, కప్పల అంజయ్య, కోట రామచొక్కం, చెరుకు లక్ష్మి, దొడ కోటయ్య, దాసరి శంకర్, రషీద్ బేగానికి పుష్పగుచ్ఛం